నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సిద్దిపేట

శుక్రవారం 1 డిసెంబర్ 2023
FRIDAY, DECEMBER 1, 2023 | SIDDIPET | పేజీలు PAGES : 8




స్వగ్రామం చింతమడకలో ఓటేసి సిరా గుర్తు చూపిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్

- ఓటు హక్కు వినియోగించుకున్న సీఎం కేసీఆర్ దంపతులు
- కదిలివచ్చిన గ్రామస్తులు
- ఘన స్వాగతం పలికిన జనం
- ప్రజలకు అభివాదం చేసి తిరిగి హైదరాబాద్ వెళ్లిన ముఖ్యమంత్రి
- ఘన స్వాగతం పలికిన జనం

# మురిసిన చింతమడక

## ముఖ్యమంత్రి రాకతో గ్రామంలో పండుగ వాతావరణం

చింతమడక ప్రజలు మురిసిపోయారు. తమ ఇంటి ముద్దుబిడ్డ, సీఎం కేసీఆర్ గ్రామానికి రావడంతో ఆనందానికి లోనయ్యారు. సిద్దిపేట రూరల్ మండలంలోని చింతమడకలో పండుగ వాతావరణం నెలకొంది. బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. తన సతీమణి శోభతో కలిసి గురువారం చింతమడకకు వెళ్లిన ఆయన అక్కడి పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. సీఎం రాక విషయం ముందుగానే తెలుసుకున్న గ్రామస్తులు పోలింగ్ కేంద్రానికి భారీగా తరలివచ్చారు. అనంతరం ఓటర్లకు అభివాదం చేసి తిరిగి హైదరాబాద్‌కు వెళ్లిపోయారు. ఈ సందర్భంగా సీఎంతో చేయి కలిపేందుకు గ్రామస్తులు ఆసక్తి చూపారు.

*– సిద్దిపేట రూరల్, నవంబర్ 30*

లోపలి పేజీల్లో..



సిద్దిపేట రూరల్ మండలం చింతమడక గ్రామంలో ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు



సిద్దిపేట పట్టణంలోని అంబిటస్ పాఠశాలలో ఓటు వేస్తున్న మంత్రి హరీశ్‌రావు

# ఓటెత్తారు..

లోపలి పేజీల్లో..

## ప్రశాంతంగా ముగిసిన పోలింగ్





- పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఎన్నికల సరళిని పర్యవేక్షించిన అభ్యర్థులు
- ఓటు హక్కును వినియోగించుకున్న మంత్రి హరీశ్‌రావు, ఇతర ప్రముఖులు
- పోలీసుల భారీ బందోబస్తు
- గురువారం సాయంత్రం ఐదు గంటల వరకు గజ్వేల్ నియోజకవర్గంలో 76.17 శాతం సిద్దిపేట 73.03, దుబ్బాకలో 82.75, హుస్నాబాద్‌లో 77.81 శాతం నమోదు
- ఈనెల 3న ఓట్ల లెక్కింపు

శాసనసభ ఎన్నికల మహా సంగ్రామం గురువారం ముగిసింది. జిల్లాలో అక్కడక్కడ ఈవీఎంల మొరాయింపులు, చిన్నచిన్న ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా కొనసాగింది. పోలింగ్ సమయం ముగిసే వరకు కూడా పలు కేంద్రాల్లో ఓటర్లు బారులు తీరగా వారందరికీ రాత్రి వరకు ఓటు వేసేందుకు అవకాశం కల్పించారు. సిద్దిపేటలో మంత్రి హరీశ్‌రావు తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇతర ప్రముఖులు వారి స్వగ్రామాల్లో ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. ఈనెల 3న ఓట్లను లెక్కించనున్నారు.ఉదయం నుంచే గ్రామీణ ప్రాంతాల్లో ఓటు వేసేందుకు ఓటర్లు బారులు తీరారు. దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా వీల్‌చైర్లు, వాహనాలు ఏర్పాటు చేయడంతో వారంతా ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలీసులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.

*– సిద్దిపేట (నమస్తే తెలంగాణ ప్రతినిధి)/ సిద్దిపేట అర్బన్, నవంబర్ 30*



సిద్దిపేట పట్టణంలోని బాలికల పాఠశాలలో ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు



మర్కూక్ మండలం పాములపర్తిలో ఓటు వేసేందుకు బారులు తీరిన మహిళలు